REGD. No. ANL 18 ESTD. 1930 26-7-1991 శుక్రవారం రూ. 1.50 పై

# జమీన్ రైతు

మేము నెల్లూరులో నూతనంగా ప్రారంభిస్తున్న 'డయాబెటిస్ క్లినిక్'లో పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్లు వెంటనే కావలెను.

Dr. Anilkumar Reddy I. MB.B,S,D. Diab(Yugoslavia)
Specialist in Diabetes
Dr. Rajitha C. M.B., B.S.
23/1247. Opp. District Court, Nellore.
Phones : 28462, 27091

సంపుటి: 62 సంచిక: 30 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు దోలేంద్రప్రసాద్

## చెన్నా మంత్రిత్వం కోరితే- వైఎస్‌ను పివి జోకొట్టాడు!

రాష్ట్ర రాజకీయాలను తీన్మార్ చేయగలవనుకున్న అసమ్మతి ఉద్యమం టాటాకు మంటవలె చల్లారిపోయింది. ఉద్రేకానికి లోనై, సమయపరిజ్ఞానం లేకుండా అసమ్మతి రణభేరి మ్రోగించిన డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి, రాజీ పడక తప్పలేదు. ఈ వారమంతా హైదరాబాదు, ఢిల్లీలలో జరిగిన నాటకీయ పరిణామాలు అసమ్మతి ఉద్యమాన్ని నీరుగార్చివేశాయి.

తన ఎన్నిక పెండింగ్‌లో వున్న సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అస్థిరత్వానికి గురికావడం ప్రధాని శ్రీ పి.వి. నరసింహారావుకు ఇష్టంలేదని మొదటినుంచీ అనుకుంటున్నదే! అయితే ఎమ్మెల్యేలలో తనకున్న బలం దృష్ట్యా ముఖ్యమంత్రి మార్పుకు ప్రధాని అంగీకరించకతప్పదని వై.ఎస్. భావించారు. శ్రీ పి.వి. అంత తెలివిగా లొంగే నాయకుడా? కర్ర విరగకుండా, పాము చావకుండా సమస్యను పరిష్కరించేశాడు.

అసమ్మతి ఉద్యమ నాయకుడు రాజశేఖరరెడ్డే అయినా - అయన్ను రెచ్చగొట్టి ఆలోచనారహితంగా కదనరంగంలోకి దూకేట్లు హిప్నటైజ్ చేసినవాడు చెన్నారెడ్డి. అటునుంచి నరుక్కుంటూ రావడానికి, ప్రధాని మొదట చెన్నారెడ్డిపై విజయభాస్కరరెడ్డి రాయబారాస్త్రం సంధించాడు. ముందు మంకుపట్టుపట్టినా చెన్నారెడ్డిగారు తన అనుచరులకు రాష్ట్రంలో, తనకు కేంద్రంలో మంత్రి పదవులిచ్చే షరతుమీద తాను ప్రారంభించిన అసమ్మతి ఉద్యమంపై తనచేతితోనే నీళ్ళు చల్లేశాడు. రాజశేఖరరెడ్డితో ఒక్క మాట మాట్లాడకుండా, ముఖ్యమంత్రితో రాజీకుదుర్చుకున్నాడు.

**ప్రస్తుతానికి అసమ్మతి ఆగం అణిగినట్లే!**

కాళ్ళు కదలని, కళ్ళు కన్పడని ముదుసలి వయసులో సైతం పదవీ లాలసత వీడని చెన్నారెడ్డితో చేతులు కల్పినందుకు పశ్చాత్తాపపడటంతప్ప మరేమీ చేయలేని నిస్సహాయుడైపోయాడు రాజశేఖరరెడ్డి; అనుచరుల మాటలు పెడచెవినపెట్టి ఢిల్లీకి వెళ్ళినందుకు మంచి గుణపాఠమే జరిగిందాయనకు. ఈ దశలో

—తరువాత 7 పేజీలో

## జానకిరాంకు యోగంపడుతుందా?

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ముఖ్యమంత్రి తుదిమెరుగులు దిద్దుతున్నారు. మంత్రివర్గంలో ఎవరెవరుండాలో ఒక జాబితాను రూపొందించుకొని 'రాజకీయాల' కనుగుణంగా మంత్రుల పేర్లను ఖాయపరచుకుంటున్నట్లు తెలుస్తోంది. చెన్నారెడ్డి వర్గీయులు మంత్రిపదవులు తిరస్కరించని పక్షంలో శ్రీ రోశయ్య, శ్రీ నరసింహారెడ్డి, ఉమావెంకట్రామిరెడ్డికి మంత్రి పదవులు ఖాయం అంటున్నారు. ఒకవేళ చెన్నా వర్గీయులు గనక తిరస్కరించే పక్షంలో కొత్తవారికి ఈ అవకాశం లభిస్తుంది. మంత్రి పదవులు లభించగలవనుకుంటున్నవారి పేర్లు జిల్లాలవారీగా ఇలా ఉన్నాయి. శ్రీ మాదాల జానకిరామ్ (నెల్లూరు), ధర్మాన ప్రసాదరావు (శ్రీకాకుళం), గురునాధరావు, సూర్యనారాయణ రెడ్డి (విశాఖ), బత్తిన సుబ్బారావు, కుడిపూడి ప్రభాకరరావు(తూర్పుగోదావరి). శ్రీమతి వరలక్ష్మి, సుభాష్‌చంద్రబోస్ (ప. గోదావరి), పేర్ని కృష్ణమూర్తి, కోనేరు రంగారావు (కృష్ణ), ధర్మారావు



వెంకటనర్సిరెడ్డి (గుంటూరు), రోశయ్య, తిరుపతినాయుడు (ప్రకాశం), కిరణ్ కుమార్‌రెడ్డి (చిత్తూరు), మైసూరారెడ్డి, నాగిరెడ్డి (కడప), అగిశం వీరప్ప (అనంతపూర్), రాయపాటి రామయ్య,

—తరువాత 12 పేజీలో



# JYOTHI NURSING HOME

(General and Eye with facilities for Micro Surgery, Computer Testing and Orthoptic exercises)

**V. R. College Center, NELLORE.**



Will be inaugurated by

**Sri N. Janardana Reddy**
Chief Minister of Andhra Pradesh

on Wednesday 31st July '91 at 5-00 P.M.

All are requested to participate in the function

**Dr. P. RAGHURAMI REDDY**

# దొంగచేతికి తాళమిచ్చి తెలివైన పనిచేశాడు ఎన్టీ ఆర్!

జిల్లా తెలుగుదేశం పార్టీ కన్వీనర్‌గా శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి నియమితులయ్యారు. పార్టీలో జరిగే ఆగడాలను నియంత్రించాలంటే, జిల్లా తెలుగుదేశం ఇన్నాళ్ళూ గత్యంతరం లేదని ఎన్టీఆర్ భావించివుంటారు. ఏ పదవీ లేక, అధికార దాహంతో గుంపులుగా చీలిపోయివుండిన ఎన్. పి. నల్లపరెడ్డి ప్రెజెంటర్ దొరకకపోయినా, ఎందుగాకా సిక్కున్న వర్గీకులా రేపింది. కొంతకు కొంతైనా ఆయన రావం చల్లారవచ్చు. చేయడానికి పనంటూ ఏమీలేకపోయినా, తిట్టడానికి నోరుదురద తీర్చుకోవడానికి కొంతవరకు తీరకాటు, అవకాశం దొరికే పదవి. కన్వీనర్ గిరి. ఆయన తత్వానికి తగిన పదవే. ముందు ముందు నిప్పులేయే తిట్లపురాణానికి రిహార్సల్‌గానో లేక ఒక్కసారి విరుచుకపడితే జిల్లా ప్రజలు తట్టుకోలేక దిమ్మతిరిగి పడిపోయే ప్రమాదంవుంది కాబట్టిగా ఫుల్‌గానో మొన్న మంగళవారం

> జిల్లాదేశం
> కన్వీనర్‌గా
> ఎన్ సి నియామకం

నెల్లూరులో చరిత్ర అడక్కుండా చెప్పింది ప్రాముఖ్యమైన బుద్ధిమంతులైన విలేఖరులను కొందర్నిపిల్చి, బ్రీఫ్ కేస్ ఇచ్చారు. హోదా కార్తికేయని, పాత పల్లవి రెండూ పాతవే. నేదురుమల్లి జనార్దనరెడ్డి తన అనుచరులను హింసిస్తున్నారని కోట దగ్గర బ్రిడ్జి కట్టనివ్వడంలేదనిచెప్పారు.

త్యాగం, సేవాభావం, మంచితనం, పట్టుదలగల అని వేదం వల్లించే ఎన్ టి రామారావుగారు ఎన్ సి కి జిల్లా పార్టీ సారధ్యం అప్పగించారంటే జనంలో హాశ్చర్యం పడిపోవాల్సిన విషయమే. ఎన్ సి 'నిలకడతనం' గురించి ఎన్టీఆర్‌కు తెలిసినంత బాగా మరెవ్వరికీ తెలియదు. 84 సంక్షోభంలో ఇద్దరెమ్మెల్యేలను నాదెండ్ల శిబిరంలో దించి, బెంగుళూరు నుంచి తరలివస్తున్న ఎన్టీఆర్ బృందంతో దారిమధ్యలో కలిసిపోయిన బుద్ధిమంతుడాయన. ఆ పార్టీనుండి తీసివేసినతర్వాత తోడిపార్టీ అని తిట్టిన పెద్దమనిషీ ఆయనే

—తరువాయి 8 పేజీలో

# పినాకిని తీరం

## సీజన్ మారింది!

మార్పు ప్రకృతి సహజలక్షణం పగలు తర్వాత రాత్రి, రాత్రి తర్వాత పగలు; వెన్నెల తర్వాత చీకటి, చీకటి తర్వాత వెన్నెల; వసంతం తర్వాత శిశిరం, శిశిరం తర్వాత వసంతం; ఎండల తర్వాత వానలు, వానల తర్వాత ఎండలు... కాలచక్రంలో ఈ ప్రకృతి మార్పులు నాటకీయంగా వచ్చిపోతూ వుంటాయి. ప్రకృతి స్వరూపస్వభావాలు కూడా ఇటీవల క్రమం తప్పుతున్నాయి. అతివృష్టి అనావృష్టివంటి అన్నివిషయాల్లో కాస్త విపరీతంగానే వుంటున్నది. ప్రకృతి మార్పుల ప్రభావం మనుష్యుల మీద సంఘం మీద, వారి ఆలోచనలు వ్యవహారాలమీద మంచిగాగాని చెడుగాగాని, అతిగాగాని అల్పంగాగాని పడుతుంటాయి.

రాజకీయాలకు, రాజకీయవాదులకు సంబంధించి ప్రజల అనుకూల ప్రతికూలాల్లో, మోజులు మమకారాల్లో, అభిమాన దురభిమానాల్లో, రాగద్వేషాల్లో, ఋతువుల తరాటాలలో అధికమో స్వల్పమో తప్ప సహజమార్గం వుండడం లేదు. ప్రకృతిలోని అస్తవ్యస్తాలు, ప్రజల ధోరణుల్లో కూడా ప్రతిబింబిస్తున్నాయి. రాజకీయ పార్టీలనుగానీ, నాయకులనుగాని ఋతువు ఎక్కించుకొని జేజే నినాదాల కాలాలాడడమో, లేదా నేలకేసికొట్టడమో జరుగుతున్నదిగాని, ఆవేశరహితమైన ఆలోచనతో అభిమాని వ్యవహరించడం జరగడం లేదు. అందువల్లే రాజకీయవాదుల ప్రాభవాలు పతనాలు సినిమా సన్నివేశాలవలె కళ్లముందు వేగంగా సాగిపోతున్నాయి; తెరమీద ఒక బొమ్మను దించి మరో బొమ్మను ఎక్కించినట్లనిపిస్తున్నది!

రాజకీయంగా నెల్లూరులో సీజన్ మారింది టి. పి. అధ్వర్యులు జమెల్లలో ఒక తెలుగుమాట వుపయోగిస్తుంటారు. ఇది ఫలానివాళ్ళ సమయం అని! అట్లా ఇది నెల్లూరులో మాగుంటవారి సమయం. పాతవల్ల రోత అని కాదుగాని, మనవాళ్ళు ఎప్పుడూ కొత్తను కోరుకుంటుంటారు; రస్మి వున్నవారివైపు మొగ్గుతుంటారు. ఇప్పుడు నెల్లూరు రాజపథంలో వున్న రాజకీయరాశి శ్రీ మాగుంట సుబ్బరామరెడ్డి. కొత్తగా రాజకీయాలలోకి వచ్చారు; ప్రతిష్ఠాత్మకమైన స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పార్లమెంటుకు ఎన్నికైనారు; ధనార్జనకు ధారాళత వుందనే పేరువుంది; ఐశ్వర్యవంతుడైనా నిగర్వి అని, వివ్యాసనమూలేదనే మంచిపేరువుంది; మంచివాడనే సదభిప్రాయమూవుంది. అందువల్లనే సన్మానాలు, సత్కారాలు, పొగడ్తల పూలమాలలే కాదు; ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు; పూర్ణకుంభాలు, ప్రత్యేకపూజలు...ఒకటేమిటి కార్యక్రమాలన్నీ సుబ్బరామరెడ్డిగారి ఇలాకా అయిపోయాయి. అది సహజం.

నెల్లూరు సన్మానాల్లో, సభల్లో, పాత్రికేయుల గోష్ఠుల్లో సుబ్బరామరెడ్డిగారు ఒంగోలునే కలవరిస్తున్నారు, ఆ సమస్యలనే ప్రస్తావిస్తున్నారు, వాటి అభివృద్ధికే కృషిచేస్తానంటున్నారు. ఒంగోలు ప్రతినిధిగా ఆయన ఆ విధంగానే మాట్లాడాలి; అది ఆయన ధర్మం. కాని నెల్లూరువారందరూ ఆయనకు ఇంతగా బ్రహ్మరథం పడుతున్నది కేవలం స్థానిక ప్రేమాభిమానాలతోననే అనుకోవాలా? మనం అనుకున్నా అనుకోకపోయినా, ఆయననెల్లూరువాడే, ఆయన చిత్తం నెల్లూరుమీదనే వుంటుంది. శ్రీ చింతా మోహన్ వలె ఆయన నెల్లూరును మరచిపోలేదు, మరచిపోడు!

సుబ్బరామరెడ్డిగారు వ్యాపార ధురీణుడేగాని, రాజకీయాలకు పుట్టుకొత్త అనే అభిప్రాయం నాలోవుండేది. ఆయనకు తెలియని రాజకీయవాదిలేడు; ఆయనతో సంబంధంలేని పెద్ద చిన్న రాజకీయ నాయకుడు అంటూలేడు; ఆ రాజకీయవాదుల సంబంధంకూడా ఒక జిల్లాకు, ఒక రాష్ట్రానికి పరిమితమైంది కాదు— అది సర్వవ్యాప్తమైంది! ఆవిషయం తెలుసుగాని, ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధంలేని ఆయనకు రాజకీయాలపట్ల వివిధ సమస్యలపట్ల దక్కని అవగాహనవుందని, రాజకీయాలలో—రాజకీయ వాదుంలో సహజంగా వుండే మెళకువలు ఆయనకు కరతలామలకమని ఎట్లా వూహించగలం? రాజకీయ సమ

—తరువాయి 19 పేజీలో


నత్రజని, ఫాస్పేటు అత్యధిక పాళ్ళలో
1:1 నిష్పత్తిలో వున్న ఏకైక కాంప్లెక్స్
ఎరువు గ్రోమోర్ 28-28-0



గ్రోమోర్, నత్రజనిని ఒకేసారి కాకుండా క్రమేణా విడుదల చేస్తుంది. ఇందువల్ల నత్రజని పైరు పెరిగే కొద్దీ ఎక్కువకాలం లభిస్తుంది.

- ★ నత్రజని, భాస్వరం అత్యధికంగా సమపాళ్ళలో వున్న కాంప్లెక్స్ ఎరువు గ్రోమోర్ 28-28-0 ఒక్కటే.
- ★ నత్రజని, భాస్వరం అత్యధిక పాళ్ళలో రసాయనికంగా కలిసి వున్నందువల్ల ఈ పోషకపదార్థాలు పైరుకు తొలిదశనుండి సమర్థవంతంగా వినియోగపడతాయి.
- ★ గ్రోమోర్ గుళిక మధ్యలో యూరియావుండి పైన అమ్మోనియం ఫాస్పేటు పొరతో కప్పబడి వుంటుంది. ఇందువల్ల నత్రజని క్రమేణా అమోనికల్ రూపంలోకి మారి నేలలో ఎక్కువకాలం నిలువ వుంటుంది.
- ★ పైరుకు నత్రజని ఎక్కువకాలం లభించడం వల్ల పైరు దృఢంగా ఏపుగా పెరుగుతుంది.
- ★ గ్రోమోర్ లోని ఫాస్పేటు నీటిలో పూర్తిగా కరగడం వల్ల పైరు దీనిని త్వరగా సులభంగా పీల్చుకుంటుంది.
- ★ గ్రోమోర్‌లో అత్యధిక పాళ్ళలో వున్న ఫాస్పేటు వేర్లు, కాండము బలంగా పెరిగేందుకు తోడ్పడి. అధిక దిగుబడికి దోహదపడుతుంది.

గ్రోమోర్ 28-28-0 ఎరువును ఈ దఫా వాడి చూడండి. ఇరవయ్యేళ్ళుగా ఎక్కువ మంది రైతులు నమ్మకంగా ఈ ఎరువునే ఎందుకు వాడుతున్నారో విశదమవుతుంది.

చేనుకు చేవ, రైతుకు రొక్కం- గ్రోమోర్






గ్రోమోర్
28-28-0

జిల్లావార్తలు

# పి డబ్ల్యు డి అధికార్ల నిర్లక్ష్యంతో 16 వేల ఎకరాలకు నీళ్ల కరువు!

అల్లూరు నియోజకవర్గంలోని వగదర్తి, రావర్లపాడు కాలువ ఇరిగేషన్ నుంచి నిరుప యోగంగా తయారైపోయింది. వగదర్తి, తపసిలాపు, చెవటపుత్తేడు, రావర్లపాడు, కట్రంగొల్ల, కొరుగుంట, నార్తమోపూరు గ్రామాలకుచెందిన 16 వేల ఎకరాలకు నీళ్ళందించే ప్రధాన కాలువ ఇది. ఈ గ్రామాలలోని చెరువులన్నింటికీ ఈకాలువ ద్వారానే నీళ్లు చేరుతాయి. ఇవుడురైతుల జీవితాలతో ముడిపడిన ఈకాలువకు ఆరేళ్ళ క్రితం వచ్చిన వెల్లువవల్ల గండ్లుపడ్డాయి. అప్పటినుంచి పూడురం అవసరమవకై పోయింది. చెరువులకు సక్రమంగా నీళ్ళు అందటంలేదు. సకాలంలో పూడురం జరగక వేసినపైర్లు దెబ్బతినిపోతున్నాయి.

ఇటు అధికారులకు, అటు ఎమ్మెల్యేల మందలాధ్యక్షులకు, ఈ ఆరేళ్ళనుంచి వినతిపత్రాలెన్నైన, వినతిపత్రాలు ఇస్తూనే వున్నారు రైతులు. ఎవరూ పట్టించుకో లేదు. పి డబ్ల్యు డి అధికారుల సంగతి సరేసరి. ఎక్కడ దొంగబిల్లులకు ఆస్కార ముందో, ఎక్కడ పనిచేయకుండానే చెక్కులు వారి దసే అవకాశంవుందో అక్కడ మాత్రమే వచ్చిన నిధులను ఖర్చుపెట్టే పి డబ్ల్యు డి శాఖకు, రైతుల సమస్యలెట్లా పడతాయి? గొర్రె కసాయివాడి మనసుగడుగుతుందా?

ఎమ్మెల్యే శ్రీ జనార్ధనరెడ్డిగారు తలచుకుంటే ఈ రైతులకష్టాలు తీర్చడం పెద్దపనా? అవసరమైతే ముఖ్యమంత్రితో పోట్లాడి ఆయినా నిధులుతెచ్చి, గండ్లు పూడ్చించి, కాలువను పారదలయోగ్యం చేస్తే 16 వేల ఎకరాలు పైసపసిమిలో కళకళలాడుతాయి. ఎమ్మెల్యేగా ఆ గ్రామాల ప్రజలలో పేరు శాశ్వత మౌతుంది.

## సహకార ఎన్నికలు ప్రస్తుతానికి సరి!

అధికారప్రకటన వెలువడలేదు గాని సహకార ఎన్నికలు వాయిదా పడినట్లేభావించవచ్చు. దేశంలో, రాష్ట్రంలో పరిస్థితులు అశాంతిగా, అలజడిగావున్నాయి; మరో ఎన్నికలకు అనుకూలంగాలేవు. సహకార ఎన్నికలను వాయిదావేసి ప్రశాంత పరిస్థితుల్లో జరపడమే మంచిది.

తెలంగాణాలో ఒక లోకోక్తి వినబడుతుంది. పెళ్ళికి సిశ్చితార్థం జరుగుతుందట; కాని అబ్బాయి బలహీనంగావున్నాడుకాబట్టి, బలం వచ్చేవరకు వాయిదావేసుకుందాం అనుకుంటారట అట్లా ప్రస్తుతం ఎన్నికలు జరపాలనే అనుకున్నట్లుంది; పరిస్థితులు అనుకూలించినట్లు లేదు!

## తెలుగుగంగ పరిహారం న్యాయంగా చెల్లించండి

కండ్లేరు మునక భూములకు సంబంధించిన తీరవజాస్తి మాగాణులకు గతంలో రూ 6500 లు లెక్కన నష్టపరిహారం చెల్లించారు. ఇప్పుడు అటువంటి భూములకు ఎకరాకు రూ. 16,000 లు లెక్కన పరిహారమివ్వాలని లోక్ అదాలత్ ఆదేశించింది. అందువల్ల పాతరైతులకు కూడా కొత్తపరిహారం ఇవ్వాలని రైతుసంఘం అధ్యక్షుడు శ్రీ బండి శంకరరెడ్డి, పెనుబర్తి సర్పంచ్ శ్రీ బండి కృష్ణారెడ్డి అధికారులను కోరుతున్నారు.

## సాక్షరతాయజ్ఞంలో ఒక సమిధ- శ్రీనివాసులు

నెల్లూరుజిల్లాలో కలెక్టర్ శ్రీ కె రాజు ఆధ్వర్యంలో విస్తృతంగా జరుగుతున్న సాక్షరతా ఉద్యమానికి సంబంధించి ప్రత్యేకంగా పేర్కొనదగిన ఉపాధ్యాయుడు- శ్రీ వి. శ్రీనివాసులు, పిగిలాం జిల్లా పరిషత్ పాఠశాలలో హిందీ పండిట్‌గా పని చేస్తున్న శ్రీ శ్రీనివాసులు- అక్షరాస్యతా ఉద్యమంపట్ల ఆకర్షితుడై, స్ఫూర్తిపొంది స్వచ్ఛంద సాక్షరతా కార్యకర్తగా జిల్లా అంతటా తిరుగుతూ సాహిత్యంద్వారా, కరపత్రాల ద్వారా, కవితాగానం ద్వారా ఉద్యమప్రచారం చేస్తున్నారు. కలెక్టర్ గారు అతడి ఉత్సాహంచూసి రు 1500 ల పారితోషికంతో సత్కరించారు.

ఉద్యమ ప్రచారంతోబాటు తన స్వంత ప్రచారం మితిమీరకుండా చూసుకుంటే, చేస్తున్న కృషికి విలువ వస్తుంది!

## దువ్వూరు ధర్మకర్తలు

సంగం మండలం దువ్వూరు గ్రామం లోని శ్రీ కోటీశ్వరస్వామి దేవాలయానికి ప్రభుత్వం నూతన ధర్మకర్తల మండలిని నియమించింది. శ్రీ కొప్పోలు రమణారెడ్డి కవపల్లి రమణయ్య, కొలగాని నరసయ్య

—తరువ 12 పేజీలో

# నెల్లూరు డి ఇ టి బదలీలో కేంద్రమంత్రి ప్రమేయం- రంగయ్యా, ఇదా ప్రజాసేవ?

నెల్లూరు టెలికమ్యూనికేషన్ డివిజనల్ ఇంజనీరు శ్రీ ఎం. ఎస్. నాయుడు తిరుపతికి బదలీ అయ్యారు; ఆయన స్థానంలో తిరుపతినుంచి శ్రీ వెంకటయ్య వచ్చి చేరారు. శ్రీ నాయుడు నెల్లూరు డిఇటి గా వచ్చి సంవత్సరంపైన ఒకనెల మాత్రమే గడిచింది.

శ్రీ నాయుడు బదలీ సాధారణంగా జరిగిందికాదు. కేంద్ర కమ్యూనికేషన్ల ఉపమంత్రి శ్రీ పి వి రంగయ్య నాయుడు అధికారుల మెడలమీద కూర్చుని, ఫాక్స్ మెసేజ్ ద్వారా ఉత్తర్వులంపి, క్షణాలలో దాన్ని అమలుచేయించారట. బదలీ ఉత్తర్వు వచ్చినతర్వాత ఒక్కరోజుకూడా వుంచలేదు- వెంటనే రిలీవ్ చేశారు. ఇంత హడావుడిగా సాగనంపబడడానికి శ్రీ నాయుడు చేసిన ఒకే ఒక తప్పు- దొంగమీటర్లతో టెలిఫోన్ ధనం దిగమింగుతున్న దొరలను అడ్డంపడడమే!

టెలిఫోన్ ఎక్ఛేంజ్‌లో జరుగుతున్న ఈ దారుణంగురించి గతవారమే సవివరంగా ప్రచురించాము. ఆవార్త ఉన్నతాధికారులదృష్టికి పోయేలోగానే డిఇటిని సాగనంపేశారు. ఈ బదలీ వెనుక టెలిఫోన్ ఎక్ఛేంజి సిబ్బందినుంచి ఢిల్లీవరకు బ్రహ్మప్రయత్నం జరిగినట్లుంది. శ్రీ నాయుడు డిఇటిగా ఇక్కడేవుంటే తమ దోపిడి సాగదని గ్రహించిన పెద్దలు పట్టుబట్టి క్షణాంపైన తరలించివేశారు. ఈ. పి. ఎన్ రావు. ప్రోగ్రాం కార్యదర్శివంటి ఉన్నతపదవులనుతలించి ఉద్యోగంలో వున్నంతకాలం రాజభోగాలననుభవించి, కుటుంబపోషణకుపేమాగ్రాం టోటురేని స్థితి వచ్చినతర్వాత రాజకీయాలలోకి వచ్చిన కేంద్రమంత్రి శ్రీ పి. వి. రంగయ్య నాయుడు, తన రాజకీయం రొదటలోనే తన స్వంతశాఖ ఆదాయానికి గండికొట్టే

> ## దొంగమీటర్ల దొరలదే పైచేయి అయింది!

పాడిచేవారికి మద్దతుపల్కి, నిజాయితీపరుడైన అధికారిని శిక్షించటూనపడంకంటే దారుణం చెప్పదగిన విషయం ఇంకొకటుంటుందని అనుకోలేము.

ఒక రిటైర్డ్ ఉన్నతాధికారిగా, ''శేష'' జీవితాన్ని ప్రజాసేవకు ఉపయోగిస్తానని చెప్పిన వ్యక్తి, ప్రజాజీవితం తొలిపాదం లోనే పతనాన్ని పరిస్తే-ఇక రాజకీయ నాయకులను నిందించి ప్రయోజనమేమిటి?

దొంగమీటర్ల కుంభకోణానికి సంబంధించి, భారతీయ జనతాపార్టీకి అనుబంధ

—తరువ 12 పేజీలో


## రొయ్యల పెంపకానికి మాగాణి 100ఎ.
## మామిడి తోటలకు మెట్ట 100 ఎ.
## మామిడి తోట 100 ఎకరాలు

బోగోలు మండలం జువ్వలదిన్నె మజరా రామచంద్రాపురం గ్రామ పొలం అమ్మబడును. వివరాలకు:

నూతలపాటి బలరామరెడ్డి
బిడవలూరు—ఫోన్ : 48

డాక్టర్ పి. ఎన్. రెడ్డి
మద్రాసు ఫోన్ : 421576, 423087

ఉ॥ 6 నుండి 8-30 సా॥ 7 నుండి 9 గం॥ లోపల సంప్రదించండి.


## శ్రద్ధాంజలి




మాకు పరమఆప్తుడు
మా మంచినికోరే మంచిమనిషి
గడ్డం పెంచలరెడ్డిగారు
30-6-91 తేది హఠాత్తుగా
పరమపదించారు. వారి ఆత్మశాంతికై
భగవంతుని ప్రార్థిస్తూ-
వారి కుటుంబానికి మా ప్రగాఢ
సానుభూతిని తెలియజేస్తున్నాము.

డా॥ కె. పుల్లయ్య
డా॥ కె. మల్లికార్జున
శ్రీహరి క్లినిక్
శ్రీనివాస అగ్రహారం-నెల్లూరు

యమ్. యస్. సోము
సిటిరాజ్ మేకెటింగ్ సెంటర్
బృందావనం-నెల్లూరు


## సులభ వాయిదాలలోలభించును

7 సం॥లు గ్యారంటీ
అతి తక్కువ ధరలలో




ప్రపంచ ప్రఖ్యాతి పొందిన ఏకైక రిఫ్రిజిరేటర్
ఆథరైజ్డ్ డీలర్:
ఫోన్:24024

## ఇన్నోవేషన్స్ నెల్లూరు
ట్రంకురోడ్ - నెల్లూరు

# శివారెడ్డి పద్యాలు

## ప్రధాని ఘనవిజయం

వెన్నెన్నో కలలుగన్నా
ఏన్నో విమర్శలెన్నో ఎదురైనా పి వి!
ఎన్నికైతే నీదా ఎన్నిక
ఏన్నో చెప్పులాగ కవికి విందొక్కట్లా!

ఇంటి మాట యిచ్చిన యోగలేని భాగ్యమ్ము,
నా గిరీకును గర్వకారణమ్ము
నీదు మంత్రివర్గ నిజమైన ఫ్లాఫ్ షో
పీ వీ! నీవుగెలవు ప్రశ్నమలవు!

పద్మనేంటు నీకు పైలపెరివిజ్ఞత నిప్పు
తిరుగులేదు కవికి తీర్పుయిస్తె
వోటమాటవిస్తె లోటువచ్చిందేం
యింత వరకు, నీకు ఏమి క్రొత్త!

కాషిపిషకాల్వ శపాఠలెవనిపుంచి
నీకు కవిని ఢిల్లీ దాకపచ్చి
న కలమ్ము రైలుదార్లీయు తెరిగాయి
యింతలోనె కాలం ఎంతిమార్పు!

## లేగుంటపాడు ఫస్టు

అక్షరాస్యతంబె అర్ధమయ్యేదేం
మొట్టమొదట నిన్న మొన్న దొరకు
యివ్వతిపుత యీడికిపద్య పోలా ప
అర్థమైంది చిరిదొమపాటు!

చప్పులేక పోత యివ్వంచిబేనేం
కులినాలిజేసి కాలమెట్నా
వెక్కలుదచ్చువచ్చు, విద్య యింతో అంతో
లేకపోత నీవు లెక్కబడవు!

చదువుకొంది యిద్దిలాన్ను మళ్ళీరాదు
మానివోత, ఆంధ్ర దొరతనమ్ము
ఎన్నొకోట్లు ఖర్చు యీ స్కీమునబెట్టింది
అతిఖరీదు చదువు అక్షరాలు

అక్షరాస్యత విషయంలో అంతెగాదు,
అనేతనింది ముందంజ అన్నిటిల్లా
పద్దురాంకంట లేగుంటపాడు, మీకు
తెలిసినట్లేదు దేహమ్ము పులకరించె!

# దొంగచేతికితాళం (2 పేజీ తరువ)

అంతర్గత ఎన్నికల్లో అంతే పోన్పు ఎక్కడో, ఎన్ని సార్లు అన్న అదరం చదివూతాడో తెక్కలేదు ఒక్కొక్క ఎన్నికకు ఒక్కొక్కరీతిలో, ఒక్కొక్క సీటులో ఒక్కొక్క తీరులో రాజకీయా న తవ గ గల్గిన రాజకుడు. పునాదులే లేకుండాపోయిన పార్టీని జిల్లాలో పున నిర్మించడానికి ఎన్టీ ఆర్ కు ఆయనవంటి "అర్క బి క్ట" దొరకడం అపార్టీ చేసు కొన్న పూర్వజన్మ సుకృతం; కాంగ్రెస్ వాదుల పూజాఫలం!

సహకార ఎన్నికల సమయంలో చన్నీ నర్ పదవి దొరకడం ఎవా. సి. అదృష్టం క్రిందే లెక్క. నాసైటీ అభ్యర్థుల నిర్ణ యంలో మేనల్లుడి ఇంట్రెస్టు దెబ్బతగల కుండా చేర్పించి అడ్డేసే అవకాశం ఇది. అందువల్లే కాబోలు ఆయన చన్నీనరుగా ఉనపేరు సిఫార్సు చేయమని చిన్న పెద్ద తారతమ్యంలేకుండా అందరిచేతులూ పట్టు కొని ప్రాధేయపడ్డాడట. జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ దేవ నారసింహారెడ్డిగారికికూడా ఎవా. సి నియామకం నచ్చివుండి ఉంటుంది. ఏపార్టీలో వున్నా నల్లపరెడ్లతో దేవకు సరసంబంధం చిరస్థాయిగా వుండదు. పార్టీలోని కుర్రకారునూరిపించి ఈ నియామకంవల్ల పెదవివిరుస్తున్నది గూడూరు దాటిపోదు. మధ్య నెల్లూరు, ఉత్తర నెల్లూరులలోని యువతరం రాజకీయవాదులతో ఎవా. సి.కి సాన్నిహిత్యం లేదు. ఆయన నివాసం కోటలో. చన్నీనర్ తో పనిబడినవారు కోటకు పోవాల్సిందే. పైగా నల్లపరెడ్ల రాజకీయ ఆలోచనలన్నీ కోటచుట్టూ, కోటలోని తమ ఇళ్ళచుట్టూ పరిభ్రమిస్తుం టాయి. సీత అయినా గీత దాటుతుంది గాని, వారుమాత్రం కోట దాటిరారు మాటంతోటలో మేనమామలేకాని పదవు లనబడే పంచాయతీదగ్గర కొచ్చేసరికి మా తమ్ముడు, మా అల్లుడు అని తలవ రిస్తారు. ఇది కుర్రతరానికి నచ్చే దోరణే నా?

గతవారం గండిపేటలో జరిగిన దేశం సమీక్షాసమావేశంలో ఎవా సి కి పదవి యోగం పడితే, మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఎ. రమేష్ రెడ్డికి తిట్ల యోగం దక్కింది. నెల్లూరులో పార్టీ ఓటమికి కారణం నువ్వే నని అగ్రనాయకులు చీవాట్లు పెట్టారట. ఎన్నికల సమయంలో ముందుగా చేతిపోయి నందుకు నిలదీశారట. నువ్వు "అన్‌ఫిట్" అనే బిరుదు కూడా ఇచ్చారట. పాపం రమేష్ రెడ్డి మాత్రమేమి చేస్తాడు. నిజాయి తీగా పార్టీకి సేవచేస్తే స్వంత పదవి ముప్పులో పడుతుంది. ఎంత ధీకొట్టినా 'అన్న' ఇంటినుంచి తరిమివేయడుకాని, తన పదవీప్రాణపు చిలుక తన చేతిలో పట్టుకొనివున్న పెద్దలు ఊరకుండరు కదా! వారు అసలుకిగొంతు కాస్త. పిసి కేస్తే తన గతేమిటి! ఎవడి పదవి మీద వాడికి తీపివుండడంలో తప్పులేదు కదా! తిట్లు గాలిలో కలిసిపోతాయి. ఛైర్మన్‌గిరి మాత్రంపోదు; కాదు, హోదాతోసహా అంటి పెట్టుకొనే వుండిపోతుంది.

అల్లూరు సర్పంచ్ శ్రీ అశోక్ రెడ్డిని తమపార్టీలోకి తీసుకున్నారీ సమావేశంలో! పక్కా కాంగ్రెస్‌వాది అయిన అశోక్ పార్టీ మార్పిడికి తీకాం పెద్దలే బాధ్యత వహించాల్సివుంటుంది. ఒక్క సర్పంచ్ పోతతో కాంగ్రెసుకు జరిగే నష్టమే మీలేదు కాని, పార్టీ అధికారంలో వున్నప్పుడు యువకులు పార్టీని వదలిపోయే పరిస్థితి ఎందుకు వస్తున్నదో ఆత్మపరిశీలన చేసుకోవలసిన పనిలేదా? ★



## కుర్తాళం స్వామిజీ అస్తమయం

కుర్తాళం ఆశ్రమాధిపతి, అసలు సిసలు తెలుగువాడు, దేశవ్యాప్తంగా అసంఖ్యాకమైన శిష్యగణం గలిగిన పరమ పవిత్రుడు శ్రీరామానంద భారతీ స్వామివారు తన 91 వ ఏట 28 తేది పరమపదించారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.

నెల్లూరుజిల్లాలోని వారి శిష్యులలో శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి ఆయనకు ప్రియతముడు. పెళ్లకూరు స్వామిజీ అస్వస్థులైనప్పటినుండి కుర్తాళంలోనే వున్నారు. స్వామీజీపవిత్రాత్మకు సర్వే శ్వరుడు శాంతిని ప్రసాదించుగాక!


# నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్‌సీల్'తో నాణ్యతకి సంబంధించిన I.S.I. చిహ్నంతో వస్తుంది. టాప్‌సీల్ వున్న మొట్టమొదటి పేపర్ క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధి చెందిన మట్సుషిటు ఎలక్ట్రిక్ - జపాన్ వారి (నేషనల్ పానసోనిక్ టెక్నిక్స్ ప్రొడక్ట్స్ తయారీ దారులు) సాంకేతిక విధానంతో తయారు చేయబడి, అత్యుత్తమంగా పని చేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది.




National నిప్పో

ప్రపంచ ప్రసిద్ధి చెందిన
జపాన్‌లోని మట్సుషిటా ఎలక్ట్రిక్ వారి
సాంకేతిక విధానంతో తయారుచేయబడింది


# సందేశం

## గురుపౌర్ణమి

28 తేది ఆదివారం గురుపౌర్ణమి ప్రారంభం.

## జూలై నెల తిథులు

ఆషాఢ బహుళ.

27 శని పాడ్యమి రా 11.43 గం. వ.
28 ఆది విదియ రా 1.50 ,,
29 సోమ తదియ రా 3.20 ,,
30 మంగళ చతుర్థి రా 3.56 ,,
31 బుధ పంచమి రా 2.56 ,,

## ఆగష్టు తిథులు

1 గురు షష్ఠి రా 2.36 ,,
2 శుక్ర సప్తమి రా 1.27 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం.ఎ.

# సితార నోరు జారింది-
# రేఖ చెయ్యి చేసుకోబోయింది!

ఎ. వి. ఎం. వారి సొంత చిత్రం షూటింగ్, హీరో రఘు గాయకుడు. అతనికి ఒక సంఘం ఘనంగా సన్మానం చేస్తుంది. అతనికి ఇచ్చిన పట్టుగాజులను సగర్వంగా తన ప్రేయసి సితారకుకూడా తన్నుకోరారు. ఇదీ ఆ తమిళ చిత్రంలో ఒక సీన్. షూటింగ్‌లో రఘు, సితారను గాజులతో అలంకరించుకోటోకే అమె హఠాత్తుగా

> మద్రాసు
> సినిమా వార్తలు

''ఛీ... ఈ షాట్‌లో నేను నటించను'' అనేసింది. దర్శకుడు నిర్ఘాంతపోయి, ''ఇందులో అసభ్యత ఏముందమ్మా!'' అన్నాడు.'' ''ఐ యాం నాట్ ఎ ప్రాస్టిట్యూట్. దానివిప్పిన తారలు ఇలాంటి సన్నివేశాలలో నటించగలరేమోగాని, నేను చచ్చినా చెయ్యను.'' అన్నది సితార. ఆసమయంలో అక్కడేవున్న మరోతమిళ నటి రేఖ (తనెవరిగ, మైకర్ రాజా) ''అంటే' మేమంతా ప్రాస్టిట్యూట్స్ అని నీ భావమా', అని లేచి, అమాంతంగా సితారకు దెబ్బ ఇవ్వబోయింది; సమయానికి దర్శకుడు అడ్డుపడడంవల్ల సరిపోయిందిగాని లేకపోతే సితార చెంప చెళ్ళుమని వుండేది. ఈ విషయం నిర్మాత ఎ. వి. ఎం. శరవణ దాకా వెళ్ళింది. అయన వెంటనే ఆ తారలను పిలిపించి, ''మీరు వచ్చి నష్టపేరుమోసిన ఎ. వి. ఎం. సంస్థ చిత్రంలో, మా స్టూడియోలో ఇలాంటి గొడవలు జరిగితే అప్రతిష్ట'' అన్నారు. సితార క్షమాపణలు చెప్పుకుంది ''అమె నాకుకూడా క్షమాపణలు చెప్పాలి- అన్నది ఆ సమయంలో లక్ష్మిరాంది తాను వుండి వుంటే, ఈసితారకథ అంతటితో ముగిసేది. అసలీమె కొన్ని చిత్రాలలో ఎంతో సెక్సీగా నటించింది. అర్థనగ్నంగా, స్విమ్మింగ్ పూల్ సీన్‌లలో పాల్గొన్నది. శోభనం సీనాలలో నటించింది. హీరో శరీరాన్ని తనకూ కాంచా కప్పితే తప్పేముందని'' రేఖ పట్టుబట్టి తనకు కూడా క్షమాపణలు చెప్పుకునేలా చేసింది

మొత్తంమీద సితార నోరుజారి ఆమాట అనడం తెలిసిన చాలామందితారలకు ఆమె పట్ల ఏహ్యభావం కల్గించింది. ఇది ఇంకా ఏ పరిస్థితికి దారితీస్తుందోమరి!

## తిరుపతిలో షూటింగ్‌లనిషేధం

రాష్ట్ర ప్రభుత్వ రాయితీల ధర్మమా అని తిరుపతి పరిసరాలలో చిత్రీకరణ జరుపుకునే చిత్రాలసంఖ్య ఎక్కువైంది. మద్రాసుకు కాస్తోకూస్తో దగ్గరగావుండడం వల్ల గత ఆరుమాసాలలో 20 చిత్రాలకు పైగా తిరుపతిలో షూటింగ్ జరిగాయి. ఐతే, ఇలా షూటింగ్‌ల తాకిడి మూలంగా దేవస్థానం భవనాల ప్రాంగణాలలో వారి కార్యకలాపాలకు అవరోధం ఏర్పడడం దృష్ట్యా పండుమాసాలతోపాటు సినిమా షూటింగ్‌లనుకూడా పవిత్రమైన ప్రదేశాలలో త్వరలో నిషేధించనున్నట్లు తెలుస్తోంది.

### రౌడీగారి పెళ్ళాం

మోహన్‌బాబు అఖండమైన తెలివిగలవాడు. అసిస్టెంట్ డైరెక్టర్‌నుంచి విలన్ అయి, హీరోపాత్రలకు ఎదిగినవాడు. కథకోసం బుర్రవేడెక్కించుకోకుండా కథరచన

—తరువాయి 11 పేజీలో



ప్రియ ఆర్ట్ మూవీస్‌వారి చిత్రంలో హృదయాలను హత్తుకునే ఒక సన్నివేశం నరేష్, వాణీవిశ్వనాథ్

## సింగీతం శ్రీనివాసరావు ఊహాజనిత శాస్త్రీ విప్లవ విచిత్రసృష్టి

కలవులు నెట్టుకొని పార్లోపలికి వెళ్ళి చూస్తే జరాక సైన్సు పరిశోధనార్థంగా తోస్తుంది. భూగోళ లా గుండ్రంగా ఒక పెద్దయంత్రం ఒకచోట నిలబెట్టబడివుంది. అక్కడక్కడా పరిశోధనకు పనికొచ్చే

## ఆదిత్య - 369

కొన్ని పరికరాలు అమర్చబడివున్నాయి. అలా నిలబెట్టబడిన యంత్రం అంతరిక్షం లోనికి కదిలే ఉపగ్రహంలా వుంది.

కాని, ఆ స్థలం అంతరిక్షంమీద ఆధిపత్యం వహించేందుకు కక్షమీదికి వదలుతున్న రహస్యకారి ఉపగ్రహం తయారీ కేంద్రంకాదు. అమెరికా స్పేస్ షటిల్, అట్లాంటిక్ నిర్మాణ స్థావరమూకాదు. ఇంగ్లీషు సైన్సు ఫిక్షను సినిమానా అంటే అదీకాదు. మరేమిటంటే దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు ఊహాప్రపంచంలో ప్రజ్వరిల్లిన శాస్త్రవిప్లవసృష్టికి ఆదర్శ ప్రతిబింబం. సింగీతం శ్రీనివాసరావు ఆలోచనల్లోనో, ఊహల్లోనో ఎక్కడోఒక చోట ఎప్పటినుంచో శాస్త్రపరిజ్ఞానం చోటు చేసుకొంటుంది. అందుకే ఆయన వున్న

> చిత్ర పవిరాక్ష
> *
> గిద్దలూరు గోపాలరావు

ట్టుండి గొప్ప సైంటిస్టయ్యారు. నిజజీవితంలోకాదు సినిమా చరిత్రలో. అయన 'కాలయంత్రం' కనిపెట్టారు సినిమాలో

—తరువాయి 11వ పేజీలో




Priyadarshini Cement Ltd.
Rajbhavan Road, HYDERABAD-500 482

